




బంగారుపాళ్యంలో...

ఊరంతా జ్వరాలే..!

ప్రైవేట్ వైద్యం కోసం అప్పులు
ప్రతిఇంట్లో ఇద్దరు ముగ్గురు
మంచం పట్టిన అంబలపూడి





ఒకే ఇంటిలో జ్వరం బారిన ఇద్దరు పిల్లలు

ఆ అరుంధతివాడ ఊరంతా జ్వరాలే.. జ్వరమొచ్చి జేబులు ఖాళీ అయ్యాయంటే వైద్యశాఖ పనితీరు అర్థమవుతోంది.. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం, ప్రైవేట్ వైద్యుల పవర్‌ఫుల్ వైద్యం వెరశి ఒక్కొక్కరికి 20వేల పైనే ఖర్చయ్యిందంటే అతిశయోక్తి కాదు. అంబలపూడి అరుంధతివాడ జ్వరాలతో మంచమెక్కింది.. విషజ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. ఇంటికి ఇద్దరు ముగ్గురు జ్వరాలతో మూలుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులు కన్నెత్తి కూడా చూడటం లేదని జ్వరపీడితులు వాపోతున్నారు. కూలి డబ్బుల ఆధారంగా జీవనం గడిపే తమకు సర్కారు వైద్యం అందడం లేదని, ప్రైవేట్ వైద్యం చేయించుకోవాలంటే అప్పులు చేయాల్సి వస్తుందని కుటుంబ పెద్దలు బాధ పడుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఉన్నా వైద్యాధికారులకు విషయమే తెలియకపోవడం విశేషం.

ప్రజాశక్తి - బాలాయపల్లి

ఇటీవల గ్రామంలో జ్వరమొచ్చి వెంటనే మృతిచెందడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అరుంధతివాడ గ్రామంలో 260మంది జనాభా ఉన్నారు. ఊరంతా జ్వరాలతో బాధపడుతున్నారు. దినసరి కూలీలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఇంట్లో ఒక్కరికి జ్వరమొచ్చినా వడ్డీకి అప్పు తెచ్చేందుకు పరుగులు తీయాల్సిందే. ఇద్దరి ముగ్గురు జ్వర పీడితులుంటే 50వేల పైనే ఖర్చు చేయాల్సి వస్తోంది.

ప్రైవేటు వైద్యం కోసం పరుగులు

ప్రభుత్వ వైద్యం అంబలపూడి గ్రామ అరుంధతి వాడ వారి దరి చేరకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రు లను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రైవేట్ వైద్యశాలలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. స్థోమత లేని వారు ఆర్‌ఎంపిలను ఆశ్రయిస్తుంటే. కొంతమంది వడ్డిలకు అప్పులు తీసుకోని వెంకటగిరి, గూడూరు పట్టణాలలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వైద్యం కోసం రూ.20వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చవుతున్నట్లు బాధితులు వాపోతున్నారు.

కానరాని వైద్య శిబిరాలు

రెండు నెలలుగా జ్వరాల తీవ్రత తగ్గకపోయినా గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించకపోవడం దారుణం. 260 జనాభా ఉన్న గ్రామంలో కచ్చితం గా మెగా వైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఇంత వరకు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఈ గ్రామం వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఒక వేళ వైద్య సిబ్బంది వస్తే ఊరిలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉండి వెళ్ళడమే తప్ప వైద్యసలహాలు ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం నెలలో రెండు సార్లు స్థానిక పిహెచ్‌సి వైద్యుడు గ్రామాన్ని సంద ర్శించి వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. రెండు నెలలుగా తీవ్ర స్థాయిలో కాళ్ళ నొప్పులతో జ్వరాలు ఉన్నా గ్రామాన్ని ఒక్కసారి సందర్శించకపోవడం గమనార్హం.

పారిశుధ్య పనులు ఎక్కడో...?

గ్రామంలో పారిశుధ్య పనులు చేసిన పాపాన పోలేదు. ఇప్పటివరకు బ్లీచింగ్ చల్లలేదు. ఫాగింగ్ చేయలేదు. జ్వరాల తీవ్రత తగ్గడం లేదు. గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించలేదు. పారిశుధ్యలోపంతో దోమలు అధికం కావడం ప్రజలు అల్లా డుతున్నారని అధికారుల దష్టికి తీసుకెళ్లినాపట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం వస్తారే తప్ప తమ బాగోగులు పట్టించుకోరని మండిపడుతున్నారు.

రూ.70వేలయ్యింది : కొత్తపల్లి వెంకటమ్మ



మా ఇంట్లో అందరికీ జ్వరం వచ్చింది. రూ.70వేలు ఖర్చయ్యింది. కీళ్లనొప్పులు రెండు నెలలుగా ఉన్నాయి. కాలు కింద పెట్టలేకపోతున్నాం. ఇంజెక్షన్ వేసుకుంటేనే కాలు కింద పెట్టి ఎంతోకొంత పనులు చేసుకోగలుగుతున్నాం.

ఇద్దరు బిడ్డలూ మంచం పట్టారు : మహేష్



నాకు ఇద్దరు బిడ్డలు. ఇద్దరూ జ్వరాలతో మంచం పట్టారు. ఆ తరువాత నా భార్యకూ జ్వరమొంచ్చింది. గూడూరులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించాను. రూ.20వేలకు పైగానే ఖర్చయ్యింది. సచివాలయ అధికారులు రావడం లేదు.

కన్నెత్తి చూసేవారే లేరు : మాధవయ్య



అరుంధతివాడ గ్రామం మొత్తం జ్వరాలు ఉన్నాయి. అధికారులు గానీ, నాయకులు గాని కన్నెత్తి చూడటం లేదు. మా ఇంట్లో అందరికీ జ్వరాలే. ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదు. ప్రభుత్వ డాక్టర్లు వైద్యం అందిస్తే ప్రైవేట్ వైద్యం ఎందుకు చేయించుకుంటాం. తినడానికి తిండిలేక చాలా మంది జ్వరాలతో బాధపడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకూ గ్రామంలో ఒక్క వైద్యశిబిరం ఏర్పాటు చేయలేదు.

నా దష్టికి రాలేదు

వినీల్‌కుమార్, ఎంపిడిఓ, బాలాయపల్లి

అంబలపూడి అరుంధతి వాడ గ్రామంలో జ్వరాలు ఉన్నాయనే విషయం నాదష్టికి రాలేదు. వెంటనే చర్యలు తీసుకుంటాం.

యువగళం @ 100 కిలోమీటర్లు

బంగారుపాళ్యంలోనూ సభ అడ్డగింత
భవనం పైనుంచి నారా లోకేష్ ప్రసంగం
రెండు వాహనాలు సీజ్ చేసి తరలింపు

ప్రజాశక్తి - బంగారుపాళ్యం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర శుక్రవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోనికి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా వంద కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రతిష్టించి, డయాలసిస్ రోగులకు తమవంతు సాయంగా వైద్య సామగ్రిని అందజేశారు. శేషాపురం గ్రామంలో చిట్టి భార్య హేమ ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకోవడంతో పార్టీ తరపున ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని చెప్పారు. గ్రామానికి చెందిన లోకేష్ కరోనా కారణంతో మృతిచెందడంతో అనాథలైన ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

పలమనేరులో అడ్డుకున్నట్లే బంగారుపాళ్యంలోనూ నారా లోకేష్ యువగళం వాహనానికి అనుమతి లేదని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. తోపులాట జరిగింది. టిడిపి శ్రేణులు రోడ్డుపైనే బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసు జులుం నశించాలని, జగన్మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎంతకీ పోలీసులు సభకు అనుమతి ఇవ్వకపోవడంతో నారా లోకేష్ హుటాహుటిన దగ్గరలో రోడ్డు పక్కన ఉన్న భవనాన్ని ఎక్కి ప్రసంగించారు. పోలీసులు అడ్డుకుంటే యువగళం ఆగదని, ఎక్కడినుంచైనా తాను 'యువగళాన్ని' వినిపిస్తానన్నారు. యువగళానికి వస్తున్న 'స్పందన' చూసి పెద్దిరెడ్డికి భయం పట్టుకుందని, అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తన డైరీలో ఆటంకాలన్నీ నోట్ చేసుకుంటున్నానని, ఖచ్చితంగా అంతకు అంత చెల్లిస్తానన్నారు. స్పీకర్లు ఉండే రెండు వాహనాలకు గంగవరానికి పోలీసులు సీజ్ చేసి తరలించారు.

శుక్రవారం మండలంలోని మొగిలి గ్రామం నుండి బొమ్మాయిపల్లి గ్రామం వరకు యాత్ర సాగింది. మొదట మొగిలి శ్రీ కామాక్షి సమేత మోగిలేశ్వర స్వామిని స్వామిని దర్శించుకుని గాండ్లపల్లి విట్టూరు బలిజిపల్లి గ్రామాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ శేషాపురం గ్రామం వద్ద తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళలతో సమావేశం జరిగినది. శేషాపురం నుండి పాలేరు ఫ్లైఓవర్ వరకు పాదయాత్ర చేపట్టి భోజన విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం పాలేరు నుండి బంగారుపాలెం పాదయాత్ర చేపడుతుండగా బంగారుపాలెం మండలం జాతీయ రహదారిలో పోలీసులు సభకు అనుమతి లేదని సభ జరగకూడదని నివారించారు. ఇందులో పోలీసులు కార్యకర్తలు నాయకుల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారి తీసినది. అనంతరం సమీపంలోని ఒక భవనం పైకి ఎక్కి నారా లోకేష్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి చేసేందుకు చేతకాక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తోందని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పలు పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చన ఘనత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర, సర్పంచులు కోక జయప్రకాష్, మురళి, అనిల్, తగవారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బుస జనార్దన్ గౌడ్, జిల్లా బీసీ సంఘం కార్యదర్శి బుస నాగరాజు గౌడు, నాయకులు కోదండ యాదవ్, రమేష్, గిరిబాబు, రాధాకష్ణన్ నాయుడు, వంశీ చౌదరి పాల్గొన్నారు.



'యువ'గళంలో... 'పసి'గళం

పోలీసులకు హీరో మోటార్స్ వితరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హీరో మోటార్స్ యాజమాన్యం వారు 120 ద్విచక్రవాహనాలను పోలీసుశాఖకు వితరణగా శుక్రవారం అందించారు. శాంతిభద్రత పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, తక్షణ అత్యవసర అవసరాలకు పెట్రోలింగ్ వాహనాలుగా ఉపయోగపడతాయి. ఎస్‌పి, కలెక్టర్‌కు వాహనాలను హీరో ఆటోమొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి అందించారు. ఎస్‌పి, కలెక్టర్లు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో ద్విచక్రవాహనాల వితరణ కార్యక్రమం జరిగింది. హీరో మోటార్ అధినేత మోహన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.





జగనన్న విదేశీ విద్యాదీవెన జమ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ, అగ్రవర్ణాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు మొదటి విడతగా 213 మందికి రూ.19.95 కోట్లు ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. తిరుపతి కలెక్టరేట్ నుండి కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులతో, లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందని, ఈ ఏడాదికి గాను టాప్ 200 విదేశీ యూనివర్శిటీల్లోని వాటిలో అడ్మిషన్లు పొందిన జిల్లాలోని ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా అందులో ఎస్సీ కేటగిరీలో ఒకరు, బి.సి కేటగిరీలో ఇద్దరు ఎంపిక అయ్యారని తెలిపారు. విద్యార్థుల ఖాతాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి బటన్ నొక్కి రూ. 24,63,041 లక్షలు జమ చేశారన్నారు. జిల్లాలోని ముగ్గురు విద్యార్థులకు మొదటి వాయిదా లో భాగంగా 25శాతం మొత్తాన్ని ఎస్సీ లబ్ధిదారులు కొమ్మపూడి జీవన్ ప్రకాష్ ఎంబిబిఎస్ కోసం 6 లక్షల 400 రూపాయలు, బీసీ కేటగిరీ కింద రాసక్కగారి ఝాన్సీరాణికి ఇంజినీరింగ్ ప్లానింగ్స్ కోర్సుకు 13 లక్షల 12వేల 641 రూపాయలు, నాగవరం బాబుకు ఎమ్మెస్సీ కంప్యూటర్స్ సైన్సెస్‌కు 5 లక్షల 50వేల రూపాయల నగదు ఖాతాల్లో జమయ్యిందని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిని రూ. 8 లక్షలకు పెంచారని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జగనన్న విదేశీ విద్యా దీవెన లబ్ధిదారులకు రూ. 24,63,041 మెగా చెక్కును అందజేశారు.

ప్రపంచంలోనే టాప్ వన్‌గా తిరుమల మ్యూజియం : ఈవో

ప్రజాశక్తి -తిరుమల

ప్రపంచంలోనే టాప్ 1 స్థాయిలో తిరుమల మ్యూజియం ను డిసెంబరు నాటికి సిద్ధం చేస్తామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది.

జనవరి నెలలో నమోదైన వివరాలు :

దర్శనం :శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.78 లక్షలు.
హుండీ : కానుకలు రూ.123.07 కోట్లు.
లడ్డూలు : విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 1.07 కోట్లు.
అన్నప్రసాదం : స్వీకరించిన భక్తుల సంఖ్య 37.38 లక్షలు.
కల్యాణకట్ట : తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 7.51 లక్షలు.



కళాతపస్వి విశ్వనాథ్ మరణం తీరని లోటు : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల/ తిరుపతి టౌన్

ప్రముఖ సినీదర్శకుడు, కళాతపస్వి కె.విశ్వనాథ్ మరణం తెలుగు సినీ రంగానికి తీరని లోటని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తెలుగు సినీదర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని ఆయన కొనియాడారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమాలు, సినీ సాహిత్యానికి, సంప్రదాయ సంగీతానికి, కళలకు తెలుగు చలనచిత్ర రంగానికి ఎనలేని ప్రతిష్టను తీసకువచ్చాయన్నారు. సామాజిక అంశాలను ఇతివత్తంగా తీసుకుని ఆయన చేసిన సినిమాలు ప్రజలను ఆలోచింప జేసేలా ఉంటాయని చెప్పారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

తెలుగు సినీ ప్రపంచంలో విలువలకు పెట్టింది పేరుగా, అమోఘమైన సంగీత కావ్యాలను తెలుగు ప్రజలకు అందించిన కళాతపస్వి విశ్వనాథ్ మతికి సిఐటియు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో విశ్వనాథ్ కు ఓ ప్రత్యేక స్థానం ఉందని, వారు నిర్మించిన అనేక చిత్రాలు సందేశాత్మకంగానూ, సామాజిక దక్పథంతోఉండేవని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే దర్శకుడుగా, తనను తాను సాధారణ మనిషిగా పోల్చుకునే కళాతపస్వి విశ్వనాథ్ మతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

ఓటి, అలవెన్సులు వెంటనే ఇవ్వాలి : సిఐటియు

సూళ్లూరుపేట : ఆర్టీసీ కార్మికులకు బకాయి పడిన ఓటి, అలవెన్స్‌లను వెంటనే ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సూళ్లూరుపేట డిపో వద్ద నిరసన తెలిపారు. ఒటి, అలవెన్స్‌లు, 2017 నుంచి ఆర్‌పిఎస్ అరియర్స్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిపో అధ్యక్షులు రమణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు బి.రవి, డిపో కార్యదర్శి టి.సాల్మన్, సిఐటియు నాయకులు బి.పద్మనాభం, పి.మనోహరం, ఎస్.అల్లయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు.



శివరాత్రి విజయవంతానికి సహకరించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో ఈనెల 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతానికి మీడియా సహకరించాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు విజ్ఞప్తి చేవారు. స్థానిక ఆలయ పరిపాలనా భవనంలో శుక్రవారం పాలకమండలి సభ్యులతో కలిసి ఆయన మీడియాతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, లోటుపాట్లపై పాత్రికేయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే శివరాత్రి ఉత్సవాల విజయవంతంలో మీడియాదే కీలక పాత్రన్నారు. 'మన ఊరు..మన గుడి.. మన ఉత్సవాలు' అన్న సదుద్దేశంతో మీడియా ముందుకెళుతోందనీ, ఈ ఏడాది నిర్వహించే ఉత్సవాలను సైతం అదే తరహాలో విజయవంతం చేయాలని కోరారు. మీడియాకవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో పాలక మండలి, ఆలాయాధికారుల సమన్వయంతో శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనీ, భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వామీ అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహాశివరాత్రి, లింగోద్భవం నాడు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి సామాన్య భక్తులు సైతం లింగోద్భవ దర్శనం కలిగేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మీడియాతో ట్రస్టుబోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు



నిత్యాన్నదానానికి లక్ష విరాళం

శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన నళిని మోహన్ శుక్రవారం రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో పాలక మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు.

నారాయణ రెడ్డికి విసి అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ , డీన్ ఫాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ కమ్యూనికేషన్ అయిన ప్రొఫెసర్ ఆచార్య నారాయణ రెడ్డి ప్రతిష్టాత్మకమైన పేటెంట్ సాధించడంపై యస్వీయూ ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వారికి పేటెంట్ పత్రాన్ని అందించి అభినందించారు. భారత ప్రభుత్వం పక్షాన ఇంటలెక్ష్యువల్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా వారు డా. సి . చంద్రశేఖర్ రెడ్డి , డా. యస్. నారాయణ రెడ్డి సంయుక్తంగా సిద్ధం చేసిన "డిజైన్ అండ్ పెర్ఫామెన్స్ అనాలసిస్ ఆఫ్ డిస్క్రీట్ వేవ్లెట్ ట్రాన్స్ ఫార్మ్ బేస్డ్ ఇమేజ్ ఫ్యూజన్ అండ్ కంప్రెషన్ ఫర్ మైక్రో ఎయిర్ వెహికల్ అప్లికేషన్స్" అనే అంశానికి పేటెంట్ మంజూరు చేశారు. ఆచార్య నారాయణ రెడ్డి వారి విద్యార్థి చంద్ర శేఖర్ రెడ్డితో కలసి సాధించిన పెటెంట్ హక్కులపై యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ఇ సి ఇ శాఖాధిపతి ఆచార్య ఉమామహేశ్వర రెడ్డి, ఇ సి మెంబర్ మధు అభినందనలు తెలిపారు.

మానవ వనరుల అభివద్ధి కేంద్రానికి రూ.39.76 లక్షల మంజూరు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ మానవ వనరుల అభివద్ధి కేంద్రానికి యుజిసి 2021- 22 ఆర్థిక సంవత్సరానికి 39.76 లక్షలు మంజూరు చేసినట్లు హెచ్ ఆర్ డి సి డైరెక్టర్ ఆచార్య కోదండరామిరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మంజూరైన పత్రాన్ని విసి ఆచార్య కె రాజారెడ్డి ఎస్వీయూ హెచ్ ఆర్ డి సి డైరెక్టర్ ఆచార్య కోదండరామిరెడ్డికి అందించారు. ఈ నిధులను మానవ వనరుల అభివద్ధి కేంద్రంలో వర్సిటీ, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు వివిధ రి ఫ్రెషర్ కోర్సులకు శిక్షణ ఇచ్చేందుకు సద్వినియోగ చేసుకోవాలని వీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ , ఇ సి మెంబర్ మధు పాల్గొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-దొరవారిసత్రం: బడుగు, బలహీన వర్గాల వారందరూ వైసీపీ సంక్షేమ పథకాలతో అభివృద్ధి సాధిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని మినమలమూడి, చందనమూడి గ్రామాలలో జరిగిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మినమలమూడి గ్రామంలోని మహిళలు పూలు, హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ వైసీపీ పాలనలోనే పేద ప్రజలు పూర్తిస్థాయిలో అభివద్ధి చెందడం జరిగిందని..ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన పలు అభివద్ధి సంక్షేమ పథకాలు.. నవరత్నాలే కారణమన్నారు. గడప గడపకు వెళ్లి కరపత్రాలు అందించి అభివృద్ధి పథకాలు తెలుపుతూ సంక్షేమ పథకాలు అందాయా.. లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని.. గ్రామస్థులు తెలియజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, జడ్పీటీసీ రమేష్, వైసీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, బాబు రెడ్డి , మధుసూదన్ రెడ్డి, నాయుడుపేట మండలం పార్టీ అధ్యక్షులు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, ఎస్సై తిరుమలరావు, ఏపీఎం పద్మావతి, ఏపీవో విజయభాస్కర్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యవేడు రూరల్ : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు సకాలంలో బిల్లులు పడుతున్నాయని.. లబ్ధిదారులు వేగవంతంగా పనులు పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. శుక్రవారం సత్యవేడు మండలం బాలకష్ణాపురం గ్రామంలో జరిగిన ˇడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇళ్ల నిర్మాణాలకు అధికారులు అందుబాటులో సహకారం అందించాలన్నారు. పేద ప్రజలను ఆదుకోవడంలో జగనన్న ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అందుబాటులోనే ఉంటానన్నారు. కార్యక్రమంలో సత్యవేడు ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ విజయలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ జానకి, ఎంపీటీసీ సుధాకర్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు గోవిందస్వామి, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరుణీష్ జత్యాకు అండగా రోహిత్



ప్రజాశక్తి -గూడూరు: గూడూరు పట్టణంలోని ఏపీ అకాడమీలో ఆర్చరీ (విలు విద్య) శిక్షణ పొందుతోన్న తరుణీష్ జత్యాకు స్పాన్సర్ గా ఎన్ఆర్ఐ రోహిత్ కుమార్ ముందుకొచ్చారు. గూడూరుకు చెందిన కోదండపాణి కుమారుడు తరుణీష్ ఆర్చరీ క్రీడలో అత్యంత చిన్న వయసులోనే అద్భుతాలు సష్టిస్తున్నాడు. ఇప్పటికే రెండు సార్లు అండర్ 14, 19 విభాగాలలో ఏపీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే మూడుసార్లు జాతీయ స్థాయిలో రాణించాడు. తరుణీష్ సాధించిన విజయాలకు సంబంధించిన ఫోటోలను ఆయన తండ్రి కోదండపాణి వాట్సప్ స్టేటస్‌లో పెట్టడంతో అమెరికాలోని గూడూరు వాసి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శీలం కిరణ్ కుమార్ తనయుడు ఎస్.రోహిత్ కుమార్ స్పందించారు. తరుణీష్ కు స్పాన్సర్‌గా ఉంటానని, ఆర్చరీ క్రీడలలో ఏ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహించినా ఆ ఖర్చులన్నీ తానే అందిస్తానని, క్రీడా సామాగ్రికి అవసరమైన సాయం అందిస్తానని చరవాణిలో తరుణీష్ తండ్రి షటిల్ క్రీడాకారుడైన కోదండపాణికి తెలిపారు. దీంతో ఆయన ఎన్ఆర్ఐ రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మహాశివరాత్రికి పటిష్ట బందోబస్తు



ప్రజాశక్తి-సత్యవేడు రూరల్: శ్రీ పళ్లికొండేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గట్టి భద్రతను కల్పించాలని సత్యవేడు సీఐ శివకుమార్‌రెడ్డిని ఆలయ ఛైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సత్యవేడు సీఐ కార్యాలయంలో సీఐ శివకుమార్ రెడ్డిని ఆయనతోపాటు ఆలయ ఈవో రామచంద్రారెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించి పత్రికలను అందించారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపళ్లి కొండేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు గట్టి భద్రతతోపాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యవేడు సర్పంచ్ మంజుల రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

దేశయ్య మృతికి భానుప్రకాష్ సంతాపం




ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని 12వ వార్డు కుందిమాకులగుంటకు చెందిన టీడీపీ నాయకులు రవి తండ్రి యేసయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మరణవార్త తెలుసుకున్న నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భానుప్రకాష్, పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. 12 వ వార్డు టీడీపీ అధ్యక్షుడు మధుకుమార్, రామచంద్రయ్య, టీడీపీ కోఆర్డినేటర్ ఈశ్వర యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు అందరి మద్దతు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్నివర్గాల ప్రజల మద్దతు లభిస్తోందని, ప్రజల కష్టాలు, సమస్యలు వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ తెలిపారు. ఎనిమిదో బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామం వద్ద జరిగిన యువగళం పాదయాత్రలో ఆయనతోపాటు ఎస్సీసెల్ నాయకుడు మున్నా భూపాల్ పాల్గొని లోకేష్ వెంట కలిసి నడిచారు.

తమిళనాడు మంత్రికి ఘనస్వాగతం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తమిళనాడు రాష్ట్ర హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ శాఖా మంత్రి గాంధీకి శుక్రవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా, సోదరులు రాంప్రసాద్‌రెడ్డి నగరిలోని మంత్రి కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ఉచిత వైద్యసేవలు



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ : లక్ష్మీపురం కాలనీలో బుచ్చినాయుడుకండ్రిగ వైద్యాధికారిణి డాక్టర్ మాధవి ఆదేశాల మేరకు డాక్టర్ పి.వి. దివాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా జలుబు, దగ్గు, జ్వరాలు వస్తున్నాయని.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, మనం నివసిస్తున్న ప్రాంతం చుట్టూ మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ .సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త రామలక్ష్మి, సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం రత్నమ్మ, గౌరీ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: పిఎంఇజిపి రుణాలను సకాలంలో గ్రౌన్దింగ్ చేయాలని, ఎపిఐఐసి పరిధిలోని పరిశ్రమల ఆస్తిపన్ను బకాయిలను యాజమాన్యాలు సత్వరమే చెల్లించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇల ఏర్పాటుకు మండలస్థాయిలో జరిగే సమావేశాలలో పరిశ్రమల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కార్యక్రమం కింద కెవిఐసిలను సమీక్షిస్తూ లక్ష్య సాధనలో పురోగతి మెరుగు పడాలన్నారు. ఎల్‌డిఎం వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో జిల్లా ఏర్పడిన నాటి నుండి 465 పరిశ్రమలకు గాను 450 అనుమతులు ఇచ్చామని, మరో 18 పరిశీలనలో ఉన్నాయని అన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 88 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.5.10 కోట్లు అందించడానికి ఆమోదం తెలిపారు. సి.డి.పి ప్రోగ్రాం క్రింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, మాధవ మాల, ఏర్పేడు మండలం, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, వెంకటగిరి శారీ ప్రింటింగ్, డైయింగ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. తిరుపతి జిల్లా నుంచి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు డిసెంబర్ నాటికి దాదాపు రూ.11,114.14 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణకు కమిటీ చర్యలు చేపట్టిందని, అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి నాయుడుపేట చంద్రశేఖర్ , తిరుపతి సుహానా సోని, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారమివ్వాలి



ప్రజాశక్తి -రేణిగుంట: గాజులమడ్యం పారిశ్రామికవాడలో గురువారం శ్రీ రాధా బయోటెక్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు కెమికల్ ట్యాంకులోకి దిగి వెంకటేష్(22), నరేంద్ర(23) చనిపోయారని.. యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని.. మతిచెందిన కార్మిక కుటుంబానికి రూ.10 లక్షలు నష్టపరిహారం యాజమాన్యం తరపున ఇచ్చి చేతులు దులుపుకోవడం పరిశ్రమ యాజమాన్యం వైఖరి దుర్మార్గమైన చర్య అని రేణిగుంట సీఐటీయూ మండల కమిటీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం సి ఐ టి యు నాయకులు పరిశ్రమ వద్ద జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పిల్లపాళెం వెళ్లి మతిచెందిన కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇచ్చేలా యాజమాన్యం తెలిపడంతో మతిచెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ.కోటి రూపాయలు పరిహారం కంపెనీ యాజమాన్యం నుంచి ప్రభుత్వం చెల్లించాలని డిమాండు చేశారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు టి.నరసింహారెడ్డి, వెంకటరమణ, సెల్వరాజ్, సత్య, శివానంద పాల్గొన్నారు.



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: సింథటిక్ రసాయనాల ట్యాంకులో పడి మృతిచెందిన వెంకటేష్, నరేంద్ర కుటుంబాలకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఎఐటియుసి డిమాండ్ చేసింది. శుక్రవారం తిరుపతి రుయా ఆస్పత్రి మార్చురీ వద్ద బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శికె.రాధాక్రిష్ణ మాట్లాడుతూ గాజులమండ్యం పారిశ్రామికవాడ ప్రాంతంలో శ్రీరాధా బయోటెక్ ఫ్యాక్టరీలో కొన్ని నెలలుగా వృథాగా ఉన్న సింథటిక్ రసాయనాల ట్యాంకులో ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకుండా కార్మికుల మృతికి కారణమైనందుకు యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. హత్యానేరం కేసు 302 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి బాధిత కుటుంబీకులకు రూ.25 లోల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.కుమార్‌రెడ్డి, చిన్నం పెంచలయ్య, జె.విశ్వనాధ్, బి.నదియా పాల్గొన్నారు.

జెసిఐ జాతీయ డైరెక్టర్‌గా ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) జాతీయ డైరెక్టర్ (శిక్షణ) గా తిరుపతికి చెందిన ఎన్ బి హర్ష వర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జెఎఫ్ఎస్. ఎం.కె కార్తికేయన్ నియామక ఉత్తర్వులు పంపారు. ఆయన ఈ పదవిలో ఏడాది పాటు ఉంటూ, శిక్షణా



కార్యక్రమాల నిర్వహణలో మార్గదర్శనం చేస్తారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వ్యాపార వేత్తలు, మహిళలకు అవసరమైన వివిధ శిక్షణ అంశాల రూపకల్పన, పర్యవేక్షణ చేస్తారు. ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థి అయిన ఆయనకు శిక్షణా రంగంలో ఉన్న అనుభవం, నైపుణ్యాల వల్ల ఈ పదవి వరించింది.

జీతాలు చెల్లించాలని ఆందోళన

బాలాయపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని వెంకటగిరి ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సెక్టర్ మీటింగ్‌కు హాజరై నిరసన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలన్నారు, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కోరారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దుచేయాలన్నారు, పని భారం తగ్గించాలన్నారు. ఉద్యోగోన్నతుల్లో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలన్నారు. ర్యాలీలు, సభలను నిషేదిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జివో నెం.1ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 300 జనాభా దాటిన గ్రామాల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ సెంటర్లలోని వర్కర్లను మెయిన్ వర్కర్లుగా తీసుకోవాలన్నారు.

పరిశోధకుడికి ప్రశ్న నుంచే ప్రాపంచిక విజ్ఞానం

ప్రజాశక్తి-క్యాంపస్: ప్రశ్న నుంచే మనిషి ప్రాపంచిక విజ్ఞానానికి చేరువ అవుతారని ఎస్వీ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా తెలుగు విభాగంలో నిర్వహించిన వర్క్ షాప్ శుక్రవారం ముగిసింది. మైసూర్ లోని భారతీయ భాషల అధ్యయన కేంద్రం (సి ఐ ఐ ఎల్) పరిధిలోని నేషనల్ టెస్టింగ్ సర్వీస్ (ఎన్ టి ఎస్) సౌజన్యంతో ఈ వర్క్ షాప్ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ముగింపు సభ శుక్రవారం సాయంత్రం ఎస్వీయూ తెలుగు భాగంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ తెలుగు విభాగం అనేక సదస్సులు, వర్క్ షాప్ లు నిర్వహించిందన్నారు. ఈ క్రమంలో ఐదు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని చెప్పారు. వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ వర్క్ షాప్ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాలపై అవగాహన పొందడంతో పాటు



ప్రశ్నాపత్రాన్ని రూపొందించే విషయంపై నైపుణ్యాన్ని సంపాదించారని అన్నారు. సీఐఐఎల్ ప్రతినిధి డాక్టర్ ఎం. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజులపాటు రిసోర్స్ పర్సన్స్ తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కతి, సంప్రదాయాలు వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారని వివరించారు. దీని ద్వారా విద్యార్థులకు ఏ విధమైన పద్ధతిలో ప్రశ్నాపత్రాన్ని రూపొందించి అందించాలనే విషయం పైన ప్రతినిధులు స్పష్టమైన అవగాహన పొందారని తెలిపారు. తెలుగు అకడమిక్ అడ్వైజర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ విజయవంతం కావడం సంతోషకరమన్నారు. ఈ వర్క్ షాప్ అందరికీ మంచి అవగాహనను అందించిందని అన్నారు. కార్యక్రమంలో సీఐఐఎల్ ప్రతినిధులు డాక్టర్ బీరేష్ కుమార్, డాక్టర్ శకుంతల, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పలు ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- రేణిగుంట: గ్రామాల్లోని యువకుల ప్రతిభను వెలికి తీయాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు కోరారు. నెహ్రూ యువ కేంద్రం చిత్తూరు, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ రేణిగుంట వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ ఆదివారం తొట్టంబేడు బ్లాక్ లెవెల్ వాలీబాల్ పోటీలను రేణిగుంట మండలం జీవగ్రంలోని పీఎం హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల వాలీబాల్ టీములు డాక్టర్ సుధాకర్ 9849473373 ను సంప్రదించాలని పేర్కొన్నారు.


చికిత్సకు సహకరిస్తున్న తారకరత్న

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: నందమూరి తారకరత్న బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. ప్రస్తుతం అతని శరీరం చికిత్సకు సహకరిస్తుందని, గుండె, కాలేయం బాగున్నాయని, మెదడుకు సంబంధించిన చికిత్స జరుగుతోందని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. రోజురోజుకూ ఆరోగ్యం మెరుగుపడుతోందని, ఆస్పత్రిలో చేరిన రోజు నుంచి నేటివరకూ ప్రత్యేక వైద్య బృందం ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. ప్రారంభం నుంచి నందమూరి బాలకృష్ణ దగ్గరుండి చూసుకోవడమే గాకుండా, వైద్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

స్విమ్స్‌లో వైద్య పరికరాలకు రూ.22 కోట్లు విరాళం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: స్విమ్స్‌లో వైద్య పరికరాల కొనుగోలు కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.22 కోట్లు విరాళంగా అందించేందుకు ముందుకొచ్చింది. టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్‌లో శుక్రవారం సాయంత్రం ఈ మేరకు ఈవో ఏవి ధర్మారెడ్డి సమక్షంలో ఐఓసీఎల్ ,స్విమ్స్ అధికారులు ఎంఓయు కుదుర్చుకున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ లో రోగులకు వైద్య సహాయం అందించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఈ నిధులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఈవో ఏవి ధర్మారెడ్డి టీటీడీ తిరుమలలో భక్తులకు, స్విమ్స్, బర్డ్, చిన్న పిల్లల ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న సేవలను వివరించారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, జేఈవో సదా భార్గవి, సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, ఎఫ్ఏసీఏవో బాలాజీ, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఐఓసీఎల్ ఎపి, తెలంగాణ ఇంచార్జ్ అనిల్ కుమార్, రాయలసీమ రీజనల్ హెడ్ రోహిత్ పాల్గొన్నారు.

తిరుచానూరు పంచాయతీ కార్యాలయం తనిఖీ



ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో కనక నరసారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు .. సలహాలు చేశారు. పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పన్నులను వసూలు చేసి పంచాయతీ ఆదాయం పెంచాలని అదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అనుమానాస్పదంగా ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎన్పీఎస్ కాలనీలో శుక్రవారం జరిగింది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు.. చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మధురం డాబాలో నవీన్ సజ్జనన్ మాస్టర్ గా పనిచేస్తూ ఒకటో తేదీ రాత్రి 11 గంటలకు ఎన్‌పీసీ కాలనీలో కృష్ణమూర్తి ఇంటి మిద్దిపైన అద్దెకు తీసుకుని కాపురం ఉన్నాడు. ఇంట్లో నిద్రించాడు. రెండో తేదీన ఉదయం 11 గంటలకు మధురం హోటల్ యజమాని శరత్ బాబు నవీన్ సజ్జన్ కు ఫోను చేయగా ఫోను తీయకపోవడంతో ఇంటి యజమానితో కలిసి అతని రూము తెరిచి చూడగా మతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బంగారుపాళ్యం సీఐ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఏ ఫౌండేషన్ ఫలితాలలో ఎమరాల్డ్స్ విజయకేతనం



తిరుపతి సిటీ: 2023 ఫిబ్రవరి మూడో తేదీన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ విడుదల చేసిన సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ ప్రొఫెషనల్ అకాడమీ విద్యార్థులు అద్భుత విజయం సాధించారని ఆ సంస్థ డైరెక్టర్లు ఈ గిరిధర్ రెడ్డి, కె విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో దామోదర్ 292, యు జైనం జైన్ 288, ఎం. కార్తీక్ రెడ్డి 274 మార్కులు సాధించి టాపర్లుగా నిలవడంతో పాటు మొత్తంగా 60.43 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను, అధ్యాపక బందాన్ని వారు అభినందించారు.

'సాయిసుధా'లో ఉచిత ఎముకుల సాంద్రత పరీక్షలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: స్థానిక రెడ్డి రెడ్డి కాలనీలోని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా పరీక్షలు చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఎముకల సాంద్రత పరీక్షలను విధిగా చేసుకోవాలని, అప్పుడే కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు వంటి ఎముకలకు సంబంధించిన వ్యాధులను నియంత్రించవచ్చునని ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ బి సుకుమార్ పేర్కొన్నారు. మనిషిలో కాల్షియం తగ్గినప్పుడు ఎముకల యొక్క అరుగుదల పట్టుత్వం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటాస్ కంపెనీ ప్రతినిధి విజయ్, డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరపీ డాక్టర్ సునీత పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి వైసిపితోనే..!



ప్రజాశక్తి - వరదయ్యపాళెం: సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే జగనన్నదేనని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. శుక్రవారం మండలంలోని గోపాల్ రావు కాలనీ నందు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను రూపొందించి నవరత్నాలు ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్న జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మప్రియ భర్త దామోదర్ రెడ్డి, జడ్పిటిసి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిలక్ బాబు, మాజీ సర్పంచ్ చిన్న, యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR.
O.S. No. 173/ 2022.

BETWEEN:
T.P. Dorai Raju. **...Plaintiff**
AND
K. Prabhakar and another.
...Defendants

NOTICE TO DEFENDANTS NO. 1 AND 2:
1. K. Prabhkar, S/o Somasundaram,Hindu, aged about 41 years, Business.
2. K. Thirumalamba, W/o K. PrabhakarHindu, aged about 38 years, Employee,Both are residing at D. No. 14-44, Shop street,Puttur town and Mandal, Tirupati district, A.P.
...Defendants No.1 and 2

Please take notice that, the above case was filed by the plaintiffagainst you for recovery of amount in the above court and same is postedon: 15.02.2023. Hence you are here by directed to attend before the abovecourt at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise theabove case will be decided an exparty.
Hg. date: 15/02/2023

G. RAJA REDDY, B.Com., LL.B.
P.KUMARVEL, B.Com, LL.B.
Advocates, Puttur.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.NO. 260 OF 2021
Andhra Pragathi Grameena Bank,Gudur Branch(Rep. by its Branch Manager).
...వాది
Vs
1.Vukku Nirupa & another
...ప్రతివాదులు
To
Vukku Nirupa (D1), W/o Koteswara Rao, R/o Batlakanupuru Village, Ozili Mandal, Tirupathi Dist.

దావా నోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీ మీద దావ దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.10.02.2023దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాధరెడ్డి
వాది తరపు న్యాయవాది,
సెల్ : 9440273358.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.NO. 137 OF 2022
Andhra Pragathi Grameena Bank,Gudur Main Branch (Rep. by its Branch Manager).
...వాది
Vs
1.Ullipayala Venu & another
...ప్రతివాదులు
To
Ullipayala Venu (D.1)S/o late Chinnaiah, R/o Karaballavolu Village, Ozili Mandal, S.P.S Nellore Dt.

దావా నోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీ మీద దావ దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.31.03.2023దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాధరెడ్డి
వాది తరపు న్యాయవాది,
సెల్ : 9440273358.